


మీడియాతో ఆకుల సతీష్..


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 8 ఏప్రిల్ 2025 పేజీలు 8


# పోయేది భూములే కాదు..! ఆక్సీజన్ బ్యాంకు కూడా..!

**సేవ్ "బయోడైవర్సిటీ".. హెచ్‌సియు పూర్వ విద్యార్థి ఆవేదనతో ప్రజావాణిలో ఫిర్యాదు..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల భూమిని హెచ్‌సియుకే వదిలేయాలని..! హైదరాబాద్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ఆకుల సతీష్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు కలిగిన యూనివర్శిటీ ఆధీనంలో ఉన్న 400 ఎకరాలు హెచ్‌సియుకే చెందినవిగా పేర్కొన్నారు.. 1974 నుండి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు.. ఐటీ హబ్‌గా పేరొందిన గచ్చిబౌలికి "ఆక్సిజన్ లంగ్‌గా" ఉన్న ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే ధ్వంసం చేయడం బాధాకరంగా ఉందని పూర్వ విద్యార్థి ఆకుల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు.. 2004లో అప్పటి "టిడిపి" ప్రభుత్వ" ఐఎంజి భారత్"కి కేటాయించిన 400 ఎకరాలు హైదరాబాద్ యూనివర్శిటీకే కేటాయించాలని సతీష్ డిమాండ్ చేశారు..

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఏర్పాటు నుండి పూర్తి ఆధారాలు ప్రజావాణిలో సమర్పించినట్లు సతీష్ పేర్కొన్నారు..

రంగారెడ్డి జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 7:

- పర్యావరణాన్ని ధ్వంసం చేయడాన్ని వెంటనే నిలిపి వేయాలని సతీష్ విజ్ఞప్తి..
- వివాదాస్పద హెచ్‌సియు 400 ఎకరాల్లో పీకాక్ లేక్ (లేక్ఐడి నెం:3701)..
- ప్రమాదంలో గున్నేరుకుంట (లేక్ఐడి నెం:3746) మంచినీటి సరస్సులు..
- ఐటీ హబ్‌కు "ఆక్సిజన్ లంగ్‌గా" ఉన్న 400 ఎకరాల బయోడైవర్సిటీ..



-2లో



ఆకులసతీష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు..

- 2004లో "ఐఎంజి" భారత్‌కి కేటాయించిన 400 ఎకరాలు హెచ్‌సియుకే ఇవ్వాలి..
- హెచ్‌సియు పూర్వ విద్యార్థి ఆకుల సతీష్ రంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు..
- 1975లో ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేంద్ర ప్రభుత్వం చట్టప్రకారమే కేటాయింపు..
- ఇందిరాగాంధీ చొరవతో యాక్ట్ 1974 నెం.39 ఆఫ్ 1974లో హెచ్‌సియు ఏర్పాటు..
- 1975లో 2500 ఎకరాల చుట్టూ దాదాపు 23 కిలోమీటర్ల కాంపౌండ్ వాల్..
- సర్వేనెం.25 కంచ గచ్చిబౌలి స్థలం హెచ్‌సియు డాక్యుమెంట్ నెం.3624/01/74.
- ప్రంపంచంలో అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన యూనివర్శిటీ హెచ్‌సియు..

# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తీర్పు

- 2013లో వరుస పేలుళ్ళలో 18 మంది మృతి
- నిందితులకు ఉరిశిక్ష విధించిన ఎన్ఐఏ కోర్టు
- తీర్పుపై హైకోర్టును ఆశ్రయించిన ముద్దాయిలు

హైదరాబాద్ పెన్ పవర్:పన్నెండేళ్ల క్రితం దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల కేసులో రేపు తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన వరుస పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి 2016లో ఎన్ఐఏ

-3లో




# ప్రజావాణి ఫిర్యాదుల చర్యల వివరాలు.. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి..

- మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 82 అర్జీలు స్వీకరించిన అధికారులు..

-3 లో



# పోయేది భూములే కాదు..! ఆక్సీజన్ బ్యాంకు కూడా..!



रजिस्ट्री सं० डी-(डी)-72 REGISTERED No. D-(D)-72

भारत का राजपत्र
The Gazette of India

असाधारण
EXTRAORDINARY
भाग II—खण्ड 1
PART II—Section 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY

सं० 61] नई दिल्ली, मंगलवार, सितम्बर 3, 1974/भाद्र 12, 1896
No. 61] NEW DELHI, TUESDAY, SEPTEMBER 3, 1974/BHADRA 12, 1896

इस भाग में भिन्न पृष्ठ संख्या दी जाती है जिससे कि यह अलग संकलन के रूप में रखा जा सके।
Separate paging is given to this Part in order that it may be filed as a separate compilation.

MINISTRY OF LAW, JUSTICE AND COMPANY AFFAIRS
(Legislative Department)

*New Delhi, the 3rd September, 1974/Bhadra 12, 1896 (Saka)*

The following Act of Parliament received the assent of the President on the 3rd September, 1974, and is hereby published for general information:—

THE UNIVERSITY OF HYDERABAD ACT, 1974
No. 39 OF 1974

[3rd September, 1974.]

An Act to establish and incorporate a teaching University in the State of Andhra Pradesh and to provide for matters connected therewith or incidental thereto.

Be it enacted by Parliament in the Twenty-fifth Year of the Republic of India as follows:—

1. (1) This Act may be called the University of Hyderabad Act, 1974. — Short title and commencement.

(2) It shall come into force on such date as the Central Government may, by notification in the Official Gazette, appoint.

2. In this Act, and in all Statutes made hereunder, unless the context otherwise requires,— — Definitions.

(a) "Academic Council" means the Academic Council of the University;

(b) "academic staff" means such categories of staff as are designated as academic staff by the Ordinances;


(c) "Board of Studies" means the Board of Studies of the University;

(d) "Chancellor", "Vice-Chancellor" and "Pro-Vice-Chancellor" mean, respectively, the Chancellor, Vice-Chancellor and Pro-Vice-Chancellor of the University;

(611)

Attested

सहायक नियंत्रक (प्रशासन)






హెచ్‌సియు భూముల చదును చేస్తున్న జేసిబి..

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల "బయోడైవర్సిటీ" ధ్వంసం చేయడం ద్వారా..! ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు.. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం ఏమైనప్పటికీ..! పర్యావరణాన్ని కాలరాసే ప్రక్రియ సబబేనా..? కాలుష్య నియంత్రణకు పచ్చని చెట్లను పెంచాల్సిన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం..! గచ్చిబౌలి ఐటీ హబ్‌కు, పరిసరాలలో నివాసితులకు ప్రమాదం ఏర్పడే అవకాశం లేదంటారా..? కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు, కనీస నిబంధనలు కూడా విస్మరించడం బాధాకరం.. ఏమాత్రం ఆలోచించకుండా రాత్రికి రాత్రే బుల్డోజర్‌లను రంగంలోకి దింపారు సరే.. అటవీశాఖ నిబంధనల ప్రకారం చిన్న చెట్టును నరికినా, సంబంధిత శాఖ అనుమతి తప్పనిసరి..! సుమారు 50 ఏళ్ళుగా పెరిగిన వృక్షాలను, రాత్రి సమయంలో నేలమట్టం చేయడం ఏచట్టంలో ఉంది.? ప్రభుత్వం దొడ్డిదారిని ఎంచుకోవడంలో ఆంతర్యం..? ఆ 400 ఎకరాలు హెచ్‌సియుకి సంబంధించినదా..! లేక ప్రభుత్వానికి చెందినదా..! అనేది పక్కన పెడితే..! ఈ పచ్చని అటవీ సంపద విధ్వంస కాండతో..! మానవాళి మనుగడకు ప్రమాదం ఉందని ఎందుకు గ్రహించడం లేదు.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పికాక్ లేక్‌ఐడి నెం: 3701, గున్నేరుకుంట లేక్‌ఐడి నెం:3746 మంచినీటి సరస్సులు కూడా కనుమరుగైతే..? పరిసరాలలో భూగర్భజలాల పరిస్థితి ఏంటి..? ఓవైపు కాలుష్యాన్ని పెంపొందించే ప్రభుత్వ చర్యలు.., మరోవైపు భూగర్భజలాలు పాతాళానికి అడుగంటే అవకాశం..ఇటు జీవ వైవిధ్యానికి కూడా వేటు.. ఆ 400 ఎకరాల స్వాధీనంతో ఎన్ని అనర్ధాలకు దారితీస్తుందో ఆలోచించండి..! కంచ గచ్చిబౌలిలో "వన్ షాట్ త్రి బర్డ్స్ ఫట్" కథ పునరావృతం..! చర్యలు విరమించుకోక పోతే.. మానవాళి మనుగడకు ప్రమాదం పొంచి ఉన్నట్లే తస్మాత్ జాగ్రత్త..

## ఈ ప్రకృతి- పర్యావరణ విధ్వంసంలో..! నిబంధనలు ఏవి..?

గత 50 సంవత్సరాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం రక్షించిన స్థలలో చెట్లను, పకృతి, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ..! ఫారెస్ట్, యూనివర్సిటీ, ఇరిగేషన్ వ్యవస్థల నుండి అనుమతులు లేకుండానే చదును చేయడం విశేషం.. ప్రస్తుత వివాదాస్పద 400 ఎకరాల్లో పీకాక్ లేక్ (లేక్‌ఐడి నెం :3701), గున్నేరుకుంట (లేక్‌ఐడి:3746) మంచినీటి సరస్సులు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని సతీష్ హెచ్చరించారు.. కలదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులే కాకుండా తెలంగాణ, దేశవ్యాప్తంగా ప్రజలందరూ కూడా సుందరమైన పకృతిని కాపాడాలని, 400 ఎకరాల స్థలాన్ని తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అప్పగించి, విద్యా అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేస్తున్నారని సతీష్ తెలిపారు.. 2500 ఎకరాల కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కులు కల్పించకుండా ప్రతిసారి తమ అవసరాల కోసం భూములను తీసుకోవడం విద్యా వ్యవస్థను చిన్నచూపు చూడటమేనని ఆరోపించారు.

## హెచ్‌సియు వైస్ చాన్సలర్ పట్టుదల.. భూమిని కాపాడింది..

గత రాష్ట్ర ప్రభుత్వలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి భూమిని కేటాయించాయి కానీ, భూమిపై హక్కులు మాత్రం కల్పించలేదు.. కానీ 1975లో భూమిని కేటాయించిన వెంటనే, అప్పటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గురుభక్ష్ సింగ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అకాడమిక్ బిల్డింగ్‌కి కేటాయించిన రూ.20 లక్షలను, 2500 ఎకరాల చుట్టూ దాదాపు 23 కిలోమీటర్ల మేర కాంపౌండ్ వాల్ నిర్మించడం వల్లనే, నేటికీ ఎకరం స్థలం కూడా కబ్జా గురికాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం చర్యలు తీసుకుందని సతీష్ పేర్కొన్నారు.. కాంపౌండ్ వాల్ నిర్మించడం వల్లనే, దాదాపు 50 సంవత్సరాలుగా దట్టమైన వృక్షాలతో అడవి నిర్మితమైందని అన్నారు..

## హెచ్‌సియు భూముల కేటాయింపు ఆధారాలు..!

హెచ్‌సియు భూములను కార్పోరేట్ శక్తులకు కట్టే ముందు ప్రభుత్వం పునరాలోచించన చేయాలని అన్నారు.. శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి సర్వే నెంబర్ 25ను 1975 లోనే కేంద్ర ప్రభుత్వం 6 పాయింట్ల ఫార్ములాలో భాగంగా నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చొరవతోనే హైదరాబాద్ యూనివర్శిటీ ఏర్పాటు జరిగిందన్నారు.. (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ యాక్ట్,1974- నెం:39 ఆఫ్ 1974) ప్రకారం..! కేంద్రం ప్రభుత్వం ఆదేశం మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ డైరీకి చెందిన సర్వే నెంబర్ 25 కంచ గచ్చిబౌలిలో 2500 ఎకరాలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కోసం కేటాయించారు..(డాక్యుమెంట్ నెం:3624/01/74).. ప్రస్తుతము సెంట్రల్ యూనివర్సిటీలో 12 స్కూల్స్ 41 విభాగాలు, దాదాపు 5,000 మంది విద్యార్థులు, దేశవిదేశాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని హెచ్‌సియు పూర్వ విద్యార్థి ఆకుల సతీష్ తెలిపారు.. ముఖ్యంగా ఈ సెంట్రల్ యూనివర్సిటీలో "రీసెర్చ్ ఓరియెంటెడ్ విద్యా విధానం" నడుస్తుందని అన్నారు.. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన విద్యను అందిస్తుందని గర్వంగా చెప్పారు..

## ఇందిరమ్మ ఆశయాలకు, ఆనవాళ్ళను. ప్రభుత్వం వ్యతిరేస్తుందా..?

మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాంలోనే 1974-75లో కేంద్రం ప్రభుత్వం యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్‌కి శ్రీకారం చుట్టారని హెచ్‌సియు పూర్వ విద్యార్థి ఆకుల సతీష్ ఆధారాలు వెల్లడించారు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాలు స్థలం, 2004లోనే అప్పటి టిడిపి ప్రభుత్వం ఐఎంజి భారత్‌కి కేటాయించిందని అన్నారు.. సదరు స్థలాన్ని ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకే అప్పగించాలని సతీష్ డిమాండ్ చేశారు.. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చొరవతో 1974లో ఒక చట్టాన్ని అమలు చేసి 2500 ఎకరాల విస్తీర్ణంలో "హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ" ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అన్మారు.. ఇందిరమ్మ ఆశయానికి వ్యతిరేకంగా..! ఆనవాళ్ళను చెరిపేసే విధంగా రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందని సతీష్ ఆరోపించారు..

# ప్రజావాణి ఫిర్యాదుల చర్యల వివరాలు.. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి..

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 82 అర్జీలు స్వీకరించిన అధికారులు..



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 7:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (82 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు..

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన పోర్టల్‌లో అప్‌లోడ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజాభవన్ నుండి ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వెనక్కి పంపే సందర్భంలో, ఎందుకు త్రిప్పి పంపుతున్నారో వివరంగా సమాచారమిస్తూ దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో నేడు తీర్పు


- మొదటి పేజి తరువాయి

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఉరిశిక్ష విధించింది. దీనిపై ముద్దాయిలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం (ఏప్రిల్ 8) తీర్పు వెలువరించనుంది. ఈ కేసులో నిందితుడు భత్కల్ ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు.

## హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు... కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో సబ్ కమిటీ సభ్యులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.జ్యుడీషియల్ రిమాండులో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను ఉపముఖ్యమంత్రి ఆదేశించారు.

## అమెరికాలో తుపాను బీభత్సం... 17 మంది మృతి




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా తూర్పు, మధ్య ప్రాంతాల్లో తుపానులు బీభత్సం సృష్టించాయి. ఈ విపత్తు కారణంగా కనీసం 17 మంది మరణించారని అధికారులు తెలిపారు. కెంటకీ, టెనెస్సీ, అలబామా ప్రాంతాలకు వాతావరణ శాఖ భారీ వర్షపాతం, ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ చేసింది. టెనెస్సీ రాష్ట్రంలో తుపాను అతలాకుతలం చేసింది. ఈ ఒక్క రాష్ట్రంలోనే 10 మంది మరణించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.కెంటకీలోని జెఫెర్సన్‌టౌన్‌లో టోర్నడో కారణంగా భవనాలు ధ్వంసమయ్యాయని ఓ మీడియా రిపోర్టర్ వెల్లడించారు. సామాజిక మాధ్యమాలు, స్థానిక మీడియాలో షేర్ చేసిన ఫోటోలలో అనేక రాష్ట్రాల్లో తుపాను కారణంగా ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నట్టు కనిపించింది. చెట్లు నేలకూలాయి, విద్యుత్ లైన్లు తెగిపడ్డాయి... కార్లు బోల్తా పడ్డాయి. PowerOutage.us వెబ్‌సైట్ ప్రకారం, ఐదు రాష్ట్రాల్లో దాదాపు 1,40,000 మంది వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణ నమూనాలు, జల చక్రం లయ దెబ్బదింటోందని, దీనివల్ల తరచుగా తీవ్రమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత సంవత్సరం యునైటెడ్ స్టేట్స్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దేశం అనేక టోర్నడోలు మరియు విధ్వంసకరమైన హరికేన్‌ల తాకిడికి గురైంది.

## అసలు ద్రవ్యోల్బణం లేదన్న ట్రంప్.. చైనాపై నిప్పులు.. ఏమన్నారంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకపక్క నేడు ప్రపంచ మార్కెట్లలో దిగజారిన పరిస్థితులు కోట్ల మంది ఇన్వెస్టర్లను ఆందోళనలకు గురిచేస్తుండగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో అసలు ద్రవ్యోల్బణం లేదని బల్లగుద్ది చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా కీలక మార్కెట్లు పతనం అయినప్పటికీ తమకు వచ్చిన నష్టం ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ట్రంప్ గత అమెరికా పాలకులపై తీవ్రంగా స్పందిస్తూ వారు చేసిన ఎకనమిక్ పాలసీదే ప్రపంచ దేశాలకు అనుకూలంగా మారాయన్నారు. ప్రధానంగా చైనా అమెరికా ఆర్థిక వనరులను లూటీ చేయటానికి గత పాలకుల తప్పుడు పాలసీలే కారణంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్ల పతనంపై ఆయన స్పందిస్తూ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గాయని, వడ్డీ రేట్లు కూడా తగ్గుతున్నాయని, ఆహార ధరలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. ఇలా అన్నీ అదుపులో ఉన్నప్పుడు అసలు ద్రవ్యోల్బణం ఎక్కడిదంటూ వ్యాఖ్యానించారు. తాను ప్రకటించిన సుంకాలు చాలా కాలంగా దుర్వినియోగానికి పాల్పడిన ప్రపంచ దేశాల నుంచి వారానికి బిలియన్ల డాలర్లను ప్రస్తుతం అమెరికాకు తీసుకొస్తోందన్నారు. అలాగే చైనా ప్రతీకార సుంకాలను ప్రకటించి తమ హెచ్చరికలను విస్మరించిదని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అతిపెద్ద దుర్వినియోగదారుడిగా ఉన్న చైనా తన హెచ్చరికలను అంగీకరించ కుండా హాస్యాస్పదంగా అమెరికాపై ప్రతీకార సుంకాలను ప్రకటించిందని ట్రంప్ అన్నారు. అనేక దశాబ్దాలుగా చైనా దుర్వినియోగానికి పాల్పడిందంటూ గత పాలకుల నిర్ణయాలను ఆయన తప్పుపట్టారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం : రాబోయే 4 రోజులు ఎండలు, వానలు




**హైదరాబాద్ పెన్ పవర్:**గత వారంలో కురిసిన వర్షాలతో ఎండల నుంచి కాస్త రిలీఫ్ దక్కినప్పటికీ.. రెండు రోజుల నుంచి ఎండలు మళ్లీ మొదటికి వచ్చాయి. ఈ క్రమంలో బంగాళాఖాతంలో తాజాగా ఏర్పడ్డ అల్పపీడనం మరో నాలుగురోజుల వర్షాలను వెంటపెట్టుకొస్తోంది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ( ఏప్రిల్ 7 ) దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది మంగళవారం ( ఏప్రిల్ 8 ) నాటికి వాయవ్య దిశగా నైరుతి బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉన్నట్లు తెలిపింది వాతావరణ శాఖ. ఆ తర్వాత 48 గంటలపాటు ఉత్తరంవైపు ప్రయాణిస్తూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి విస్తరించే ఛాన్స్ ఉందని పేర్కొంది వాతావరణశాఖ. దీని ప్రభావంతో రాబోయే 4 రోజులపాటు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది వాతావరణ శాఖ. అల్పపీడన ప్రభావంతో ప్రస్తుతం ఉన్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే 4 రోజుల పాటు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగి, ఆ తర్వాత స్వల్పంగా తగ్గుతాయని తెలిపింది . ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో 2 నుంచి 4 డిగ్రీలు పెరిగి, ఆ తర్వాత స్వల్పంగా తగ్గే ఛాన్స్ ఉందని తెలిపింది వాతావరణ శాఖ.

# బీజేపీని 8 స్థానాల్లో గెలిపిస్తే కేంద్ర బడ్జెట్‌లో ఇచ్చిన నిధులు సున్నా: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్ పెన్ పవర్:**లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని 8 స్థానాల్లో గెలిపిస్తే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధులు శూన్యమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు బీజేపీ నేతలు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మెట్రోకు నిధులు కోరితే ఇవ్వలేదని ఆరోపించారు. మూసీ పునరుజ్జీవనానికి నిధులు అడిగితే రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఎప్పుడైనా మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు. మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు అడగడం లేదని నిలదీశారు. తెలంగాణలోని ప్రాజెక్టుల గురించి బీజేపీ నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదని మండిపడ్డారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉందని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలు అమ్మేసిందని, లక్ష ఎకరాలను డీఫారెస్ట్ చేస్తే ఎందుకు అడగలేదని బీజేపీ నేతలను ఆయన నిలదీశారు.

# ఏఐ తో మానవాళికి ముప్పు తప్పదంటున్న గూగుల్



**హైదరాబాద్ పెన్ పవర్:**కృత్రిమ మేధ.. రోజురోజుకూ మరింత అడ్వాన్స్ అవుతున్న ఈ సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్తులో మానవాళి మనుగడకే ప్రమాదంగా మారుతుందనే భయాందోళనలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఈ ఆందోళన తొందర్లోనే నిజం కాబోతోందని తాజా పరిశోధనలో వెల్లడైంది. గూగుల్ డీప్ మైండ్ తన పరిశోధనా పత్రంలో ఈ వివరాలు వెల్లడించింది. 2030 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరింత అభివృద్ధి చెందుతుందని, ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)గా రూపాంతరం చెందుతుందని పేర్కొంది. ఈ వెర్షన్ మనుషులను మించిపోతుందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ పరిమితులను అధిగమిస్తుందని తెలిపింది. ఏఐకి మానవ తెలివితేటలు రావడంతో పాటు మానవులతో సమానంగా పనిచేయగల ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. ఈ పరిణామంతో మానవాళి అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు డీప్ మైండ్ సీఈవో, కో ఫౌండర్ షేన్ లెగ్ మాట్లాడుతూ.. మానవాళికి ఏజీఐ తీవ్ర హాని తలపెట్టే ప్రమాదం ఉందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అయితే, ఈ ముప్పు ఎలాంటిది, మానవాళి మనుగడకు ముప్పు ఎలా వస్తుందనే వివరాలను ఆయన వెల్లడించలేదు. తమ పరిశోధన ఏఐని నియంత్రణలో ఉంచడంపైనే కేంద్రీకరించామని, దానివల్ల ఎదురయ్యే ముప్పును తప్పించే ప్రయత్నాలపై లోతుగా అధ్యయనం చేశామని వివరించారు. ఏఐని దుర్వినియోగం చేస్తూ ఇతరులకు హాని కలిగించేందుకు ఉపయోగించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డీప్ మైండ్ పరిశోధనా పత్రంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. మిస్ యూజ్, మిస్ అలైన్ మెంట్, మిస్టేక్స్, స్ట్రక్చరల్ రిస్క్ వంటి అంశాలతో ఏజీఐతో నష్టాలు కలిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ నష్టాలను తప్పించేందుకు డెవలపర్లు భద్రతా ప్రోటోకాల్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపింది. మనుషులకు ముప్పు కలిగించే పనులకు సంబంధించి ఏజీఐ సామర్థ్యాన్ని పరిమితం చేయాలని పేర్కొంది.

# అంధులను కోర్టుల చుట్టూ తిప్పుతున్నారంటూ అధికారులపై హైకోర్టు జడ్జి ఆగ్రహం




హైదరాబాద్ పెన్ పవర్:కొందరు అధికారులు నిజమైన అంధులని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పడంపై మండిపడ్డారు. కొందరు అధికారుల తీరు వల్ల అంధుల ఉద్యోగ జీవితం మసకబారుతోందని అన్నారు. తమను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించారంటూ కొందరు అంధులు హైకోర్టును ఆశ్రయించారు. వేర్వేరు కారణాలతో తొలగించడంపై ఎనిమిదేళ్లుగా వారు న్యాయపోరాటం చేస్తున్నారు. వారంతా కోర్టుల చుట్టూ తిరగడానికి కారణమైన అధికారులపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ కై భారీ ధర్నా

హైదరాబాద్ పెన్ పవర్:సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ టఎస్పీడీసీఎల్ఊ లో కాంట్రాక్టర్లనే కాదు కాంట్రాక్టు కార్మికులను కూడా పట్టించుకోవాలని వారిని రెగ్యులర్ చేయాలని కోరుతూ తిరుపతి నగరంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు భారీ ధర్నాను నిర్వహించారు.సోమవారం నాటి ఉదయం లక్ష్మీపురం సర్కిల్ నుంచి కేశవాయనగుంట ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వరకు వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు ఎర్రజెండాలు చేతబట్టి సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శన లక్ష్మీపురం సర్కిల్ నుంచి ఎస్పీడీసీఎల్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం కార్పొరేట్ కార్యాలయం వద్ద ధర్నాను ఉద్దేశించి నాయకులు ప్రసంగించారు.ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు ఆరుబయటే నేలపై కూర్చొని తమ సమస్యలు పరిష్కారం చేయాలని, చంద్రబాబు ప్రభుత్వం న్యాయం చేయాలని, పవన్ కళ్యాణ్ హామీలను నెరవేర్చాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ ధర్నాను ఉద్దేశించి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని, వందలసార్లు వినతి పత్రాలు సమర్పిస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. 2022 పి.ఆర్.సి అరియర్స్ కార్మికులకు నేటికీ చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు.రాష్ట్రంలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కృషి కారణంగా వేల కోట్ల రూపాయల ఆదాయం సంస్థకు చేకూరుతున్నా, కార్మిక సమస్యలను పరిష్కారం చేయడంలో యాజమాన్యం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని, న్యాయంగా రావాల్సిన అంశాలను కూడా ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా పేదలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.వాచ్ మెన్లుగా పనిచేసి షిఫ్ట్ ఆపరేటర్లుగా ప్రమోషన్ తీసుకున్న కార్మికులకు సంవత్సరాలుగా వేతనం పెంచకుండా, గతం కంటే తగ్గించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వేలాది మందితో ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పి4 పేరిట పేదల బతుకుల్ని పెద్దల దయాదాక్షిణ్యానికి వదిలి వేస్తున్నదని, డిస్కాములు ఆదాయాన్ని కాంట్రాక్టర్లు కొల్లగొడుతున్నారని, కొల్లగొట్టింది సొమ్మే నన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోయి, పేదరికం రూపుమాపే బాధ్యతను వారికే అప్పజెప్పడం అంటే పులులకు మేకలని అప్పజెప్పడమేనని తీవ్రస్థాయిలో విమర్శించారు.

ఎస్పీడీసీఎల్ పరిధిలో ఆదాయం 16 వేల కోట్ల రూపాయలు ఉండగా కష్టపడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కోసం ఒకటిన్నర శాతం కూడా ఖర్చు చేయడం లేదని వచ్చిన ఆదాయంలో 95% విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్న కార్పొరేట్ శక్తులకు అందిస్తున్నారని సిఎండి పరిధిలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించకుండా నానబెడుతూ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పెరిగిన ధరల కారణంగా కార్మికులు అల్లాడిపోతున్నారని, విద్యా, వైద్యం,

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో వేతనాలు పెంచమని కోరటం, ప్రభుత్వం, డిస్కాం అధికారులు నేరంగా భావిస్తున్నారని దీనిని సిఐటియు చూస్తూ ఊరుకోదని, రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు పోవాల్సిన పరిస్థితిని సృష్టించవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు.యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్పీడీసీఎల్) అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం రాజు బొజ్జ సుమన్ లు మాట్లాడుతూ 2022వ సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్న పిఆర్ సి అరియర్స్ ను తక్షణమే చెల్లించాలని వాచ్ మెన్ నుంచి షిఫ్ట్ ఆపరేటర్లుగా ప్రమోషన్ పొందిన కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా రూ. 28 వేల వేతనం చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వాచ్ మెన్ గా పనిచేస్తూ ఐ టి ఐ విద్యార్హత ఉన్నవారికి స్కిల్డ్ వేతనం రూ. 25000లు చెల్లించాలని, ప్రతి ఆరు నెలలకు విడిఎ పాయింట్లు కలపాలని, నూతన ఆపరేటర్లుగా చేరిన కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా రూ. 28000లు వేతనం చెల్లించాలని, మీటర్ రీడర్లకు మరియు పీస్ రేట్ కార్మికులకు, స్టోర్ హమాలీలు, బిల్ కలెక్టర్లు, జెన్కో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ఎన్రో అకౌంట్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## అమెరికాలో దారుణం..నలుగురు బాలికల గొంతు కోసిన సైకో..కాల్చివేత




హైదరాబాద్ పెన్ పవర్:అమెరికాలో దారుణం జరిగింది.ఓ వ్యక్తి తన బంధువులైన నలుగురు బాలికల గొంతుకోశాడు. తీవ్రగాయాలతో బాలికలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మటన్ కొట్టే కత్తితో బాలికల గొంతు కోసినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలంలోని నిందితుడిని పోలీసులు కాల్చి చంపారు. నిందితుడి మానసిక స్థితి సరిగ్గా లేదని తెలుస్తోంది. అమెరికాలోని బ్రూక్లిన్?లోని బ్లడీ అపార్టుమెంట్?లో ఈ ఘటన ఆదివారం(ఏప్రిల్6) ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది.

ఆదివారం ఉదయం బ్రూక్లిన్లోని ఓ ఇంట్లో జరిగిన హింసాత్మక దాడిలో 8నుంచి16 యేళ్ల వయస్సు గల నలుగురు బాలికలు తీవ్రంగా గాయపడ్డారు. పిల్లలతో బంధువు అని భావిస్తున్న లాంగ్కియాన్ చెన్ (49) అనే వ్యక్తి ఆ బాలికలపై మాంసం కట్ చేసే కత్తితో దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు.

11 ఏళ్ల బాలిక 911 కు కాల్ చేయడంతో న్యూయార్క్ పోలీసులు సంఘటనా స్థాలానికి చేరుకున్నారు. నిందితునిపై కాల్పులు జరిపారు. ఆ బాలిక ఒక గదిలో దాక్కుని అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది. నలుగురు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రస్తుతం ప్రాణాపాయం ఏమీ లేనట్లుగా పోలీసులు తెలిపారు.

ఈ దాడి వెనుక గల ఉద్దేశ్యం ఇంకా స్పష్టంగా తెలియలేదు. నిందితుడి మానసిక అనారోగ్య స్థితిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఏదైనా గృహ హింస ఉందా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

## బాడీ బిల్డర్స్ టార్గెట్.. భారీగా స్టెరాయిడ్స్ అమ్మకాలు.. రూ. 2 లక్షల స్టాక్ సీజ్ చేసిన పోలీసులు




హైదరాబాద్ పెన్ పవర్:యువతలో బాడీ బిల్డింగ్ పై మోజు ఉన్నోళ్లు చాలామంది ఉంటారు. అయితే.. సిస్టమాటిక్ గా బాడీ పెరగాలంటే చాలా టైం పడుతుంది. దీంతో త్వరగా బాడీ పెంచాలన్న ఆలోచనతో స్టెరాయిడ్స్ ని ఆశ్రయిస్తున్నారు చాలామంది. ఈ వీక్నెస్ ని క్యాష్ చేసుకునేందుకు కొందరు కేటుగాళ్లు నిషేధిత స్టెరాయిడ్స్ ను అమ్ముతున్నారు. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఈ దందా ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్ లో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న నిషేధిత స్టెరాయిడ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపారు పోలీసులు. హైదరాబాద్ లోని హుమయిన్ నగర్ లో అక్రమంగా సేకరించి అమ్మకాలు చేస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్ ఫోర్స్ పోలీసులు.పక్కా సమాచారంతో దాడులు చేసిన పోలీసులు నిందితులు మహమ్మద్ నజీర్, సంజీవ్, ఇమ్రాన్ ఖాన్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 1.80లక్షల విలువగల 23రకాల స్టెరాయిడ్స్ సీజ్ చేశారు పోలీసులు.ఈ నిషేధిత స్టెరైడ్స్ కి మార్కెట్లో భారీ డిమాండ్ ఉన్నట్లు తెలిపారు పోలీసులు. ఇంజక్షన్స్, టాబ్లెట్స్, క్యాప్సుల్ రూపంలో కండరాల పెరుగుదలకు స్టెరాయిడ్స్ అమ్ముతున్నట్లు తెలిపారు పోలీసులు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 34 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య



**హైదరాబాద్ పెన్ పవర్:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా, 26 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా శాప్ చైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ లు విచ్చేసి టిడిఆర్ బాండ్ల అవకతవకలకు పాల్పడిన వారిపై విచారణ జరపాలని, ఇవ్వాల్సిన వారికి పారదర్శకంగా అందజేయాలని కమిషనర్ ను కోరారు. వేశాలమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ నరసింహ ఆచారి కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నందు ఆక్రమిత స్థలంలో మరుగుదొడ్లు , వాహనాల పార్కింగ్ వినియోగిస్తున్నారు పరిష్కరించాలని, సంజీవయ్య నగర్ లో రాకపోకల మార్గం ఆక్రమించారని, ఆస్తిపన్ను అధికంగా వస్తోంది తగ్గించాలని, అమెరికా బార్ వద్ద వివిధ కంపెనీల వానలు రోడ్డుపై నిలబెట్టడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజి అరికట్టాలని, ప్రభుత్వ ఇళ్లు ఇప్పించాలని, జర్నలిస్ట్ కల్యాణిలో చెట్టు కొమ్మల వలన రాకపోకలకు ఇబ్బంది ఉందని , టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, పలు ప్రాంతాలలో సి.సి.రోడ్లు వేయాలని, చెరువులు ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించాలని, విశ్వ సాయి విద్యాలయం వద్ద రాకపోకలకు ఇబ్బంది ఉంది తొలగించాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ సుంకం భారం ప్రజలపై కాదు కంపెనీలపైనే-

### పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రం క్లారిటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. లీటర్‌పై 2రూపాయలు పెంచుతున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. ప్రభుత్వం సోమవారం నాడు పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 2 పెంచినట్లు ప్రకటించింది, గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం. ఈ మార్పులు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ భారం ప్రజలపై పడబోదని కేంద్రం స్పష్టం చేసింది. ఇది కేవలం కంపెనీలకే వర్తిస్తుందని క్లారిటీ ఇచ్చింది.

సిలిండర్‌పై రూ. 50 పెంపు

: దేశవ్యాప్తంగా గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్రం. ఎల్పీజీ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# అడవితల్లి బాట' కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అడవితల్లి బాట' కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించారు. గిరిజన గ్రామాల్లో రోడ్లను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గిరిజన గ్రామాల్లో డోలీ మోతలు తప్పాలని పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి పవన్ కళ్యాణ్ నేరుగా దుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో శ్రీకారం చుట్టనున్నారు. ఉప ముఖ్యమంత్రి అంటే ఏసీ ఛాంబర్లలో ఉండటం కాదన్నారు. ప్రజల్లోకి వెళ్లారు. వారి సమస్యలు విన్నారు. విని వదిలేయకుండా కార్యచరణతో ముందుకొచ్చారు. సమస్యలు తీర్చేలా కదం తొక్కుతున్నారు. 3 నెలల క్రితం ఆ అడవిలోకి వెళ్లి నేనున్నానంటూ భరోసా ఇచ్చి వచ్చారు. ఇప్పుడు ఆ గిరిజన గ్రామంలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడలో అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. పెదపాడు గ్రామంలో గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారుడోలీ మోత తప్పాలి.. ఇక్కడ పర్యాటకం అభివృద్ధి కావాలి అని పిలుపు నిచ్చారు పవన్. రోడ్లు అభివృద్ధి చేశాక అంబులెన్సులు గిరిజన మారుమూల ప్రాంతాలకు వెళ్తున్నాయని అన్నారు. దేశం మొత్తం పర్యాటకులను ఆకర్షించేలా.. అరకు టూరిజం డెవలప్‌మెంట్ కోసం సీఎం చంద్రబాబు, మంత్రి దుర్గేష్ లతో మాట్లాడతానని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు చేయొద్దని.. ఆ వ్యసనానికి లోను కావొద్దని పవన్ పిలుపు ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని తాను ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగితే.. 24 గంటల్లో 49 కోట్లు మంజూరు చేశారని పవన్ చెప్పారు. గత వైసీపీ హయాంలో రోడ్లకు కేవలం 92 కోట్లు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక గడిచిన 8 నెలల్లోనే 1,500 కోట్ల విలువైన రోడ్ల పనులకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. డబ్బులు చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తున్నామని.. ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పివిటీజీ ప్రాంతాలను కలిపే రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం దుంబ్రిగూడ ఆశ్రమ పాఠశాలలో బహిరంగసభలో పవన్ పాల్గొంటారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, ఘన స్వాగతం పలికారు. పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, బోడపాటి శివదత్, పసుపులేటి ఉషాకిరణ్,

భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఉన్నారు. ఏప్రిల్ 8న ఉదయం అరకు మండలంలోని సుంకరమిట్ట చేరుకుని పైవంతెనను ప్రారంభించనున్నారు. అనంతరం విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్‌కు చేరుకుని ఎకో టూరిజంపై అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహిస్తారు. ఏపీలో పర్యాటకాభివృద్ధి, ఎకో టూరిజానికి ఉన్న అవకాశాలపై అధికారులతో ఆయన చర్చిస్తారు. గత %హా=జూ% ప్రభుత్వ హయంలో గిరిజన గ్రామాలను గాలికి వదిలేస్తే, కూటమి ప్రభుత్వంలో 10 నెలల లోనే రూ. 1,000 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. వాటితో గిరిజన గ్రామాలకు రోడ్లు వేస్తూ మహర్దశ తీసుకొస్తున్నారని జనసేన, కూటమి నేతలు చెబుతున్నారు.

# బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు పోలీసులు నోటీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

కంచ గచ్చిబౌలి భూముల అంశంలో బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆ భూమల విషయంలో ఏఐ టెక్నాలజీ వినియోగించి ఫోటోలు, వీడియోలు తయారుచేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఏప్రిల్ 9, 10 తేదీలలో విచారణకు హాజరు కావాలని నోటీసులలో గచ్చిబౌలి పోలీసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంత్ మీద గత 16 నెలల కాలంలో 21 కేసులు నమోదయ్యాయి. రంగారెడ్డి జిల్లాలోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలం అంశం బయటకు రావడంతో అవి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని, అటవీ భూములు అని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. హెచ్‌సీయూ విద్యార్థులు తమ భూములను లాక్కోవద్దంటూ ఆందోళన కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు సైతం ఆ భూముల జోలికి రావొద్దని, అభివృద్ధి పేరుతో వినాశనం చేయవద్దని తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో జింకలు చనిపోయిన ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. కొన్ని ఏఐ జనరేటెడ్ ఫొటోలు సైతం సోషల్ మీడియాలో పోస్టులు చేయడంతో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెరిగింది. జాతీయ స్థాయికి వివాదం వెళ్లడం, సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని అందులో ఏ పనులు చేయవద్దని ఆదేశాలు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం నష్ట నివారణ చేపట్టింది. తెలంగాణ హైకోర్టు హెచ్‌సీయూ భూముల పిటిషన్లనమన్నే క్రిశాంక్ బీఆర్ఎస్ నేత నోటీసులపై స్పందించారు.. 'కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించింది. అందులో భాగంగానే నాకు నోటీసులు ఇచ్చింది. మేం ఎక్కడా %హా×% వాడలేదు. టెక్నాలజీ వాడి వీడియోలు, ఫొటోలు క్రియేట్ చేయలేదు. ఇటీవల %ఎజఖ% కు సంబంధించి విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్ని వాస్తవమే. ఈ నోటీసులను మేం లీగల్ గా చట్టపరంగానే ఎదుర్కోటాం. జింకలు ఎందుకు రోడ్డు మీదకు వచ్చాయి, ఇళ్లలోకి కూడా వెళ్ళాయో.. అవన్నీ వీడియోలు ఉన్నాయని' స్పష్టం చేశారు. అక్కడ జింకలు లేవు, అక్కడ నక్కలు మాత్రం ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వెళ్లకుండా ఆంక్షలు పెట్టారు, ఇక్కడకు ఎవరు రావొద్దు అని ప్రకటనలు సైతం చేశారు. కానీ %హాఅ% తో వీడియోలు క్రియేట్ చేశారని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది. అసలు కాంగ్రెస్ కు %హాఅ% గురించి మాట్లాడే అర్హత ఉందా. జాతీయ స్థాయిలో ఆ వీడియోలలో జింకలు,నెమళ్లు ఉన్నాయని తేలింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నాపై 4 కేసులు పెట్టింది. ఇంతకీ అక్కడ జింకలు చనిపోవడానికి కారణం ఎవరు, ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరు? ఇందుకు కారణం అయిన వారిపై కదా కేసులు పెట్టాల్సింది. కొందరు రూ. 20 వేలు ఇచ్చి మరీ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేపిస్తున్నారు. నేను మాత్రం ఎలాంటి ఏఐ వీడియోలు, ఫొటోలు క్రియేట్ చేయలేదు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశా అనేది మొత్తం అబద్ధం' అన్నారు.

# ‘ఎమర్జింగ్ టెక్నాలజీస్’ హబ్‌గా తెలంగాణ,

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ నుంచి 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ‘ఎడ్గర్ పాంగ్’ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ను ‘ఎమర్జింగ్ టెక్నాలజీస్’ కు హబ్ గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని తెలిపారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్ కే పరిమితం చేయలేదని... వరంగల్, కరీంనగర్ లాంటి ఇతర నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్ (ఇండియా %-% సౌత్) డేనిస్ టాం, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్కిల్స్ యూనివర్సిటీ అధికారులతో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదన్నారు. అయితే మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. కోర్సుల రూపకల్పనలో వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. కోర్సు పూర్తయ్యే లోగా యువతను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

# భారత స్టాక్ మార్కెట్‌లో రక్తపాతం

**హైదరాబాద్ పెన్ పవర్:**
సోమవారం, ఏప్రిల్ 7, 2025) భారత స్టాక్ మార్కెట్‌లో రక్తపాతం కనిపించింది. సుంకాల సునామీలో షేర్లు ఎరుపు రంగు పులుముకుని పోటెత్తాయి. మార్కెట్ ప్రారంభ సమయంలోనే అమ్మకాలు వెల్లువెత్తాయి. ఇండియా విక్స్ తప్ప ఏ ఒక్క సూచీ కూడా గ్రీన్‌లో కనిపించలేదు. మార్కెట్ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే %దీూజు%



సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు లేదా 5.27% పతనమై ఇంట్రాడేలో 71,425.01 కనిష్ట స్థాయికి చేరుకుంది. %చీూజు% నిఫ్టీ 1,160.8 పాయింట్లు లేదా 5.06% క్షీణించి ఇంట్రాడేలో 21,743.65 కనిష్ట స్థాయికి చేరుకుంది. ఇది భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోని అతి పెద్ద క్రాష్‌ల్లో ఒకటి. కాలం మారుతున్న కొద్దీ సెన్సెక్స్ %�льн% నిఫ్టీ చాలా క్రాష్‌లు ఎదుర్కొన్నాయి. పుస్తకాలలో నమోదైన మొదటి క్రాష్ 1865 నాటిది.

భారత స్టాక్ మార్కెట్‌లో టాప్-10 క్రాష్‌లు:

1. 2024 క్రాష్: 2024లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు సెన్సెక్స్ దాదాపు 10,000 పాయింట్లు లేదా 11.79% పడిపోయింది. ఆ నాలుగు నెలల్లో నిఫ్టీ 12.38% జారిపోయింది. ముఖ్యంగా, 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత, జూన్ 3-4 వరకు నిఫ్టీ 1,380 పాయింట్లు లేదా 5.93% నేలచూపులు చూసింది.

2. 2020 క్రాష్: కోవిడ్-19 మహమ్మారి సెన్సెక్స్ %�డ% నిఫ్టీని వణికించింది. ఆ ఏడాది ఫిబ్రవరి 28న సెన్సెక్స్ 1,448 పాయింట్లు కోల్పోయింది %డ% మార్చి 4, 6 తేదీల్లో 1,000 పాయింట్లు పడిపోయింది. తరువాత, సెన్సెక్స్ 2,713.41 పాయింట్లు (సుమారు 8%) పడిపోయింది, మార్చి 16న నిఫ్టీ కూడా 9,200 స్థాయి కంటే కిందకు జారిపోయింది. 2020 మార్చి 23న, సెన్సెక్స్ 3,934.72 పాయింట్లు (13.15%) %డ% నిఫ్టీ 1,135 పాయింట్లు (12.98%) పడిపోయి ఒక్కరోజులో రక్తచరిత్ర చూపించాయి.

3. 2015 క్రాష్: 2015 ఆగస్టు 24న సెన్సెక్స్ 1,624 పాయింట్లు పడిపోయింది, %డ% నిఫ్టీ 490 పాయింట్లు పడిపోయింది. చైనాలో ఆర్థిక మందగమనం %డ% యువాన్ విలువ తగ్గింపు భయాలు ఆసియా మార్కెట్లను భయాందోళనకు గురిచేశాయి.

4. 2008 క్రాష్: లెమాన్ బ్రదర్స్ సంక్షోభం తర్వాత వచ్చిన ఆర్థిక మాంద్యం కారణంగా, ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు రక్తపాతాన్ని కళ్లజూశాయి. 2008 జనవరి 21న సెన్సెక్స్ 1,408 పాయింట్లు క్షీణించి 17,605కి చేరుకుంది, ఈ కారణంగా ఏర్పడిన సాంకేతిక లోపంతో ఆ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకే క్లోజ్ అయింది. దీనిని బ్లాక్ మండే అని కూడా పిలుస్తారు. అదే నెలలో, సెన్సెక్స్ 15,332 కనిష్ట స్థాయికి చేరుకుని 2,273 పాయింట్ల అతి పెద్ద ఇంట్రాడే పతనాన్ని చూసింది. జనవరి 22న కూడా, బీఎస్ఈలో ట్రేడింగ్ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే ఒక గంట పాటు నిలిపేశారు. ఎందుకంటే, సెన్సెక్స్ దాని సర్క్యూట్ పరిమితి 10%ను దాటింది.

5. 2007 క్రాష్: 2007లోనూ ఆర్థిక మాంద్యం కారణంగా మార్కెట్ ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఈ ఒక్క సంవత్సరంలోనే ప్రధాన సూచీలు ఐదు పెద్ద పతనాలను చవిచూశాయి. ఏప్రిల్ 2న సెన్సెక్స్ 617 పాయింట్లు పడిపోయింది. ఆగస్టు 1 %డ% 16 తేదీలలోనూ భారీ పతనం. అక్టోబర్ 18న సెన్సెక్స్ %డ% నిఫ్టీ వరుసగా 1,428 పాయింట్లు %డ% 208 పాయింట్లు కోల్పోయాయి. నవంబర్ 21 %డ% డిసెంబర్ 17 రోజుల్లోనూ భారీ కోతకు గురయ్యాయి.

6. 2004 క్రాష్: సెన్సెక్స్ 2004 మే 17న 15.52% పడిపోయింది, చరిత్రలో ఇదే అతి పెద్ద పతనంగా మారింది. ఇది కూడా బ్లాక్ మండే. సార్వత్రిక ఎన్నికల్లో %చీణూ% ప్రభుత్వం ఓటమితో ఇది జరిగింది.

7. 1992 క్రాష్: హర్షద్ మెహతా స్కామ్ కారణంగా 1992 ఏప్రిల్ 28న సెన్సెక్స్ 12.77% జారిపోయి అథఃపాతాళాన్ని చూసింది.

8. 1991 క్రాష్: హర్షద్ మెహతా %డ% కేతన్ పరేఖ్ వంటి పెద్ద ప్లేయర్లు చేసిన మోసాల కారణంగా స్టాక్ మార్కెట్‌లు తల్లడిల్లాయి. ప్రపంచ పరిస్థితులు కూడా కష్టాలను పెంచాయి.

9. 1982 క్రాష్: 1982లో, బెంగాల్‌కు చెందిన బేర్ కార్టెల్, షేర్లను, ముఖ్యంగా రిలయన్స్ షేర్లను షార్ట్ సెల్లింగ్ చేయడంతో మార్కెట్ నివ్వెరపోయింది. వరుసగా మూడు రోజులు %దీూజు%ని మూసేశారు. ఓ అంచనా ప్రకారం, దాదాపు 1.10 లక్షల షేర్లలో షార్ట్ సెల్లింగ్ జరిగింది.

## సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ఖాయమని అనుకుంటున్న టైమ్ లో ఆయనకు సుప్రీంకోర్టు నుంచి ఊరట లభించింది. ఏపీ మద్యం కేసులో మిథున్ రెడ్డిని ఇప్పటికిప్పుడు అరెస్ట్ చేయొద్దని సుప్రీం కోర్టు ఏపీ పోలీసులకు ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణ జరిగే వరక్కుయన్ను అరెస్ట్ చేయవద్దని చెప్పింది. మద్యం కేసులో మిథున్ రెడ్డికి ఏపీ సీఐడీ ఉచ్చు బిగిస్తోంది. సుప్రీంలో కాస్త ఊరట లభించినా, మిథున్ రెడ్డి అరెస్ట్ మాత్రం ఖాయమనే అంటున్నారు.వైసీపీ హయాంలో మద్యం అమ్మకాల విషయంలో అవినీతి జరిగిందనే ఆరోపణలతో ఏపీ సీఐడీ విచారణ మొదలు పెట్టింది. పార్టీ నేతల పేర్లతో కొత్త కంపెనీలు సృష్టించి తక్కువ క్వాలిటీ మద్యాన్ని అమ్మారనే ఆరోపణల మేరకు సీఐడీ కేసు నమోదు చేసింది. ఎంపీ మిథున్ రెడ్డికి ఈ అవినీతిలో భాగస్వామ్యం ఉందని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు నోటీసులిచ్చేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. అయితే ఈ కేసులో తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని భావించిన మిథున్ రెడ్డి ముందుగా హైకోర్టుని ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ కోరారు. ఈ విషయంపై హైకోర్టులో విచారణ జరిగింది. మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని ఇంకా మిథున్ రెడ్డిని ఈ కేసులో నిందితుడిగా పేర్కొనలేదని ఏపీ సీఐడీ కోర్టుకి తెలిపింది. దీంతో కోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ని తిరస్కరించిందిహైకోర్టు తిరస్కరించడంతో మిథున్ రెడ్డి సుప్రీంకోర్టు మెట్లెక్కారు. ఆయనకు అక్కడ ఊరట లభించింది. విచారణ పేరుతో పిలిచి ఆయన్ను అరెస్ట్ చేయొద్దని సుప్రీంకోర్టు ఏపీ సీఐడీ పోలీసులకు ఆదేశాలిచ్చింది.మిథున్ రెడ్డిని ఈ కేసులో నిందితుడిగా చేర్చలేదన్న ఏపీ సీఐడీ అధికారులు హైకోర్టు బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేసిన మరుసటి రోజే ఆయన కోసం ఢిల్లీ చేరుకున్నారు. దీంతో మిథున్ రెడ్డి షాకయ్యారు. ఏ క్షణమైనా తనను అరెస్ట్ చేసే అవకాశముందని అనుమానించారు. అందుకే ఆయన సుప్రీంకోర్టు మెట్లెక్కారు. ఎట్టకేలకు బెయిల్ రావడంతో కాస్త రిలాక్స్ అవుతున్నారు మిథున్ రెడ్డి.ఏపీలో వైసీపీ హయాంలో మద్యం విషయంలో పెద్ద కుంభకోణం జరిగిందని టీడీపీ ఆరోపిస్తోంది. మద్య నిషేధం పేరుతో గత వైసీపీ ప్రభుత్వం కల్తీ మద్యాన్ని అధిక ధరలకు అమ్మిందని అంటున్నారు. సొంత బ్రాండ్లతో వైసీపీ నేతలే మద్యం తయారు చేసి, వాటిని అధిక ధరకు విక్రయించారనే ఆరోపణలున్నాయి. ఈ కేసులో చాలామంది బడా నేతల పేర్లు వినపడుతున్నాయి. ఎంపీ మిథున్ రెడ్డికి కూడా ఈ అవినీతిలో భాగముందని అంటున్నారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన ఏపీ సీఐడీ.. పలువురిని ప్రశ్నించింది. మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుస్తున్న క్రమంలో ఆయన బెయిల్ తెచ్చుకున్నారు. అయితే సీఐడీ మాత్రం మిథున్ రెడ్డి విషయంలో పక్కా ఆధారాలు సేకరిస్తున్నట్టు సమాచారం. త్వరలో ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీ లో కలపాలని బైక్ ర్యాలీ ..

**రంగారెడ్డి: పెన్ పవర్:** మహేశ్వరం మండలంలోని 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీ లో కలపాలని గత కొన్ని రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్న %జీూజ% నాయకులు ఈ రోజు మహేశ్వరం నుండి కలెక్టరేట్ వరకు 300 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు.ఈ మేరకు నాయకులు ప్రజావాణిలో డిఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా %జీూజ% నాయకులు మాట్లాడుతూ... మహేశ్వరం మండలంలోని మొత్తం 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీ లో కలపాలని ఎమ్మెల్యే, స్థానిక మంత్రి ని కలవడం జరిగిందని మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీ లో కలిపితే మా గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతుంది, అలాగే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి అని అన్నారు. ఫ్యూచర్ సిటీలో కాలపాలని అన్ని పార్టీలు కలిసి రావడం అభినందనీయం అన్నారు ఫ్యూచర్ సిటీలో కలపక పోతే ఉద్యమాన్ని మరింత బలంపేతం చేస్తామన్నారు.

## కల్తీ మద్యంపై పోలీసుల దాడులు

**నల్గొండ: పెన్ పవర్:**నల్గొండ జిల్లా చండూర్ ప్రాంతంలో కల్తీ మద్యం మాఫియా రెచ్చిపోయింది. ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఓ గ్యాంగ్ కు చెక్ పెట్టేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో, చండూర్, నాంపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లోనే ఈ భారీ కల్తీ మద్యం ముఠా గుట్టు రట్టయింది. కల్తీ మద్యం సేవించి ఆసుపత్రి పాలైన బాధితులు, ఈ మద్యాన్ని తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ముఠా సభ్యుల కాల్ డేటా వివరాల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ముఠాకు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో వెలుగులోకొచ్చిన ఈ కల్తీ మద్యం తయారీకి బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వం వహించాడు. నలుగురు ఏజెంట్లు, డ్రైవర్లను ఉపయోగించి, కోళ్ల ఫారాల్లో స్పిరిట్ నిల్వ చేసి, అక్కడి నుండి స్థానికంగా సరఫరా చేయాలని ఈ ముఠా పన్నాగం పన్నింది. ఈ కోళ్ళ ఫారం యజమాని కూడా ఈ నేరంలో భాగస్వామిగా ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. స్వాధీనం చేసుకున్న స్పిరిట్ బాటిల్ లను, మద్యం శాంపిల్స్ను ల్యాబ్ పరీక్షలకు పంపించారు. ఈ మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలపై వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## అందరికి థాంక్స్ ఎమ్మెల్యే రాజా సింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీరామనవమిని పురస్కరించుకొని తలపెట్టిన శోభయాత్రకు సహకరించిన పోలీసు , మున్సిపల్ , వాటర్ వర్క్స్ శాఖల అధికారులకు గోశామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ధన్యవాదాలు తెలిపారు. అయితే కొంతమంది పోలీస్ అధికారులు కావాలని రామ భక్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. కావాలనే యువతపై లాఠీ ఛార్జ్ చేసి , శోభయాత్రలో అలజడి సృష్టించాలని చూశారన్నారు. తమ శోభయాత్రకు కు పోలీస్ బందోబస్తు అవసరం లేదని ... తమ వాలంటీర్లతో సమర్థవంతంగా నిర్వహించుకునే వాళ్ళమని అన్నారు. రంజాన్ , క్రిస్మస్ పండుగలకు కోట్లాది రూపాయలు ప్రజల డబ్బును ఖర్చుపెడుతున్న ప్రభుత్వానికి , హిందువుల పండుగలకు ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారని ప్రశ్నించారు. శోభాయాత్ర లో అత్యుత్సాహంగా ప్రదర్శించిన పోలీసుల ఆధారాలు తన వద్ద ఉన్నాయని... వారిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని రాజా సింగ్ కోరారు.

# అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకై రేపు ఎమ్మెల్సీ కవిత దీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యూనైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. దీనికి సంబంధించి సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ నేతృత్వంలో నాయకులు ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

బీసీల ఆత్మ బంధువు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చాలా కాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విధితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ నెల 11న పూలే జయంతిలోగా ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



కాగా, ఇందిరా పార్కు వద్ద బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.... బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలేను చట్టసభల ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు నవీన్ ఆచారి , శ్రీధర్ రావు, పెంటా రాజేష్ , యునైటెడ్ ఫుల్ ఫ్రంట్ నాయకులు అలకుంటల హరి, గోపు సదనందు, మారయ్య, నిమ్మల వీరన్న, విజేందర్ సాగర్ , డి నరేష్ కుమార్, అశోక్ యాదవ్ , లింగం శాలివాహన , పుష్ప చారి , తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:** మున్సిపాలిటీలో గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు డిమాండ్ చేశారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన టీడీఆర్ మేళా స్పెషల్ డ్రైవ్‌ను తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జి.నర్సింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణతో కలిసి పరిశీలించారు. మేళాకు పెద్ద ఎత్తున వచ్చిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పట్టణ అభివృద్ధి పనులు, విస్తరణ పనుల్లో భాగంగా అర్హులకు అన్యాయం చేసి బినామీలకు లబ్ధి చేకూరేలా వైసీపీ నేతలు చేసిన అవకతవకలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ మౌర్యారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతిలో అభివృద్ధి పనులకు ఎంత ఖర్చుపెట్టారో, ఎక్కడ అభివృద్ధి చేశారో స్పష్టత లేదని, వాటికి సంబంధించిన బిల్లులను నిలిపివేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ మేయర్‌లు భూమన కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డిల ప్రోద్భలంతో వారి బినామీలకు లబ్ధి చేకూరే విధంగా ఆనాడు ప్రభుత్వం పనిచేసిందని, దాని కారణంగా అర్హులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తుడా మాస్టర్ ప్లాన్‌ను అనుసరించకుండా దానికి విరుద్ధంగా వైసీపీ నేతలు ఈ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. దానికి మున్సిపల్ సిబ్బంది కూడా సహకరించడంతో రాష్ట్రంలోనే అతిపెద్ద టీడీఆర్ స్కామ్ తిరుపతిలో జరిగిందన్నారు. బాధితులకు కనీసం నోటీసులు ఇవ్వలేదన్నారు. లెక్కలు, కొలతలు లేకుండా ఇష్టానుసారంగా భవనాలను కొట్టేశారని, వాటికి సంబంధించి వివరాలు కూడా లేకపోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారని వివరించారు. కమిర్షియల్‌ను నాన్ కమర్షియల్‌గా, నాన్ కమర్షియల్‌ను కమర్షియల్‌గా ఇష్టానుసారంగా నమోదు చేశారన్నారు. తిరుపతి మున్సిపాలిటీలో ఇంకా గత వైసీపీ ప్రభుత్వ ఛాయలు తేటతెల్లంగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. దీనివల్ల ప్రజల్లో ప్రస్తుత ప్రభుత్వంపై కూడా అనుమానం కలిగే అవకాశాలున్నాయని, తక్షణమే గత ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పనిచేసిన అధికారులు, సిబ్బందిని బదిలీ చేయాలని రవినాయుడు కోరారు. అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజ రెడ్డి ఇంకా వైసీపీ మత్తులోనే తూగుతున్నాడని, ప్రజలందరూ ఆయనను తక్షణమే తొలగించాలని ఫిర్యాదులు చేస్తున్నారని కమిషనర్‌కు వివరించారు. టీఎంసీ అధికారులు పనితీరును మార్చుకోవాలని, ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు విన్నవించారు. దీనిపై కమిషనర్ మౌర్యా స్పందిస్తూ గతంలో మీ దగ్గర నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టామని బదులిచ్చారు. అలాగే ప్రజల నుంచి మీ నుంచి వస్తున్న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతామని, బదిలీలకు సంబంధించి చర్యలు చేపడుతున్నామని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పులిగోరు మురళీకృష్ణారెడ్డి, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, తెలుగుయువత నాయకులు తోట వాసుదేవ, హేమంత్‌రాయల్, గోపీ, రంజిత్, మధు, తదితరులు పాల్గొన్నారు.